క్లుప్తంగా

శ్రమశక్తి అవార్డు గ్రహీత నాగయ్యకు సన్మానం



నాగయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నుంచి శ్రమశక్తి అవార్డు అందుకున్న కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగ నాగయ్యను మంగళవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముమ్ముందు కార్మికులకు, యాజమాన్యాలకు వారధిగా నిలుస్తూ కార్మికుల పక్షాన పోరాటం చేయాలని నాగయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో సామా వెంకన్న, పరిక వెంకటేశ్వర్లు, రాములు, ఆంజనేయులు, ఒంటిపాక విక్రమ్, పాండునాయక్, షేక్ అఫ్జల్, బొంగరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చక్రాల అశోక్‌కు మంగళవారం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.27వేల చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన కార్యాలయంలో అందజేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పన రవీందర్‌రెడ్డి, మంద సైదులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

నిడమనూరు : ఉపాధి కూలీలకు వేసవి నేపథ్యంలో వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముకుందాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, డీవైఎఫ్ఐ నాయకులు మలికంటి చంద్రశేఖర్, ఉపాధి కూలీలు రేష్మ, రజియా, లక్ష్మమ్మ, వెంకటమ్మ, శ్రీను, వెంకట్ రెడ్డి, ధనమ్మ, మల్లయ్య, ఏడుకొండలు ఉన్నారు.

జయంత్యుత్సవాలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐయూ వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ శత జయంత్యుత్సావాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య పిలుపునిచ్చారు. మంగళవారం శత జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 12న నిర్వహించనున్న ఉత్సవాల్లో శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతికిరణ్, ఇమ్మానియల్, రవి, వీరన్న, సందీప్, శారద, సాలమ్మ, శ్రీనునాయక్, సైదులు, కాశయ్య, రమేష్, జానికిరాములు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి

మిర్యాలగూడ టౌన్ : డ్యాన్స్ మాస్టర్లకు ప్రభుత్వ బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా రూ.5లక్షల వరకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాతనబోయిన శేకర్, పట్టణ అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్, జిల్లా కార్యదర్శి రాములు అన్నారు. మంగళవారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్యాన్స్ మాస్టర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఈ సంఘం నాయకులు ప్రవీణ్, సైదులలు,, రాకేష్, నవీన్, హనుమంతు, కొండల్, వీరు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి బీసీ నేతల వినతి



రామకృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

మిర్యాలగూడ టౌన్ : స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(చీఫ్ సెక్రటరీ) కె. రామకృష్ణారావుకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా కె.రామకృష్ణారావును శాలువాతో సత్కరించారు. నాలుగేళ్లుగా బకాయిలు ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాజుల లింగం గౌడ్, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ తదితరులున్నారు.

బయట చెత్త వేస్తే.. జరిమానా

- దేవరకొండను చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
- అవగాహన కల్పిస్తున్న సిబ్బంది
- ప్రజలు సహకరించాలని కోరుతున్న మున్సిపల్ అధికారులు

దేవరకొండ : రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, ఓపెన్ ప్లాట్లు..ఇలా ఎక్కడ పడితే అక్కడ చెత్తను ఇష్టారాజ్యం గా పడేసే వారిపై చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రజా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బయట చెత్త వేసే వారికి జరిమానా విధించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ ఆటోలకు కాకుండా ఆరు బయట చెత్తను పడేసేవారిని గుర్తించి జరిమానా విధించిందుకు యాక్షన్ ప్లాన్ సైతం చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కాగా బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయకుండా చెత్త సేకరణకు వచ్చే ఆటోలకు మాత్రమే చెత్తను ఇవ్వాలని ఇప్పటికే మున్సిపల్ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఎంతమంది చెత్తను ఆటోల్లో వేస్తున్నారు..ఎంతమంది రోడ్లు, ఓపెన్ ప్లాట్లలో పడేస్తున్నారు...అనే వివరాలను సేకరించనున్నారు. అంతేగాకుండా చెత్త సేకరణకు సరిపడా స్వచ్ఛ ఆటోలు ఉన్నాయో..లేవో అనే విషయాలపై సైతం అధికారులు దృష్టి సారించనున్నారు.



ఓపెన్ ప్లాట్‌లో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

పేరుకుపోతున్న చెత్త..

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోతుంది. మున్సిపాలిటీ నుంచి చెత్త సేకరణకు వచ్చే ఆటోలకు తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడవేస్తున్నారు. దీంతో సమస్య జఠిలంగా మారింది. ఇప్పటికే ఆయా కాలనీలు, ప్రాంతాలను గుర్తించి సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు రోడ్లపై చెత్త, చెదారాన్ని సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు. కాగా ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరించే ఆటోలు, ట్రాక్టర్లకు సైతం ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. దేవరకొండ మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో పట్టణప్రజలు సైతం పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు.

చెత్త వేసే వారిని గుర్తిస్తాం



దేవరకొండ మున్సిపాలిటీలో బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేసే వారిని గుర్తించి జరిమానా విధించనున్నాం. ఇందుకు సంబంధించి వంద రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం. ప్రజా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో త్వరలో ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం. పట్టణ ప్రజలు చెత్త సేకరణకు వచ్చే వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలి. తడి, పొడి చెత్తను వేరు చేసి వాహనాల్లో వేయాలి.

– సురిగి శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, దేవరకొండ

సమానత్వం కోసం పోరాడుదాం

- అఖిల భారత మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన



సమావేశంలో మాట్లాడుతున్న సృజన

దేవరకొండ : మహిళలకు సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వానికై పోరాడుదాం అని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఉస్తేల సృజన, నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మహిళా శక్తి గురించి మాట్లాడుతుంది కానీ మహిళా శక్తిని నిర్వీర్యం చేసే సనాతన ధర్మాలను పాటించాలని నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళ ఉద్యోగ వేతనాలు వ్యత్యాసంగా ఉన్నాయన్నారు. శాశ్వత ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని తగ్గిస్తున్నట్లు వారు తెలిపారు. సమాన పనికి సమాన వేతనం అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో నడుస్తున్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పల్లా నర్సింహారెడ్డి, పల్లె నరసింహ, రమ, మంజుల, జ్యోతి, అలివేలు, సంగీత, సరిత, జ్యోతి, బద్ది, మమత, తదితరులున్నారు.

రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

చింతపల్లి : రైతులందరూ వసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుని విశిష్ట గుర్తింపు కార్డులను పొందాలని వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి కోరారు. మంగళవారం రైతు వేదికలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తమకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుందని, రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడంతో ఈ ఫార్మర్ ఐడీ కేటాయించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకం ఆధార్కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

గుర్రంపోడు : మండలంలో మంగళవారం సాయంత్రం లక్ష్మీదేవిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం పరిసరాల్లో కురిసిన అకాల వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఆందోళనకు దిగారు. లారీల కొరతతో రోజులు తరబడి ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వల్ల అకాల వర్షాలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. కేంద్రం పక్కనే ఉన్న నల్లగొండ దేవరకొండ ప్రధాన రహదారిపై కొద్ది సేపు రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. తన 200బస్తాల ధాన్యం కాంటా వేసి ఐదు రోజులు గడిచిందని, ఇప్పుడు కురిసిన వర్షంతో బస్తాలు తడిచాయని, మళ్లీ ఆరబెట్టాల్సి రావడం భారంగా మారుతుందని రైతు నాగులవంచ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం మానిటరింగ్ అధికారి కమలాకర్ రేపటి నుంచి లారీలు సరిపడా వస్తాయని, వారంలో కేంద్రం ఖాళీ చేస్తామని రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.



గుర్రంపోడు : తడిసిన బస్తాలతో ఆందోళన చేస్తున్న రైతులు

ఈదురుగాలులకు పంట నష్టం

నిడమనూరు : ఈదురుగాలులతో మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాల్లో కూరగాయల రైతులు, పండ్ల తోటల రైతులకు నష్టం వాటిల్లింది. సోమవారం రాత్రి వచ్చిన ఈదురుగాలులకు ఉట్కూరు, బంటువారిగూడెం, నందికొండవారిగూడెం గ్రామాల్లో కాకర, దొండ తీగజాతి కూరగాయల రైతులు పాతిన పెండల్స్(మొక్కలకు ఆధారంగా పాతిన కర్రలు, స్తంభాలు) పడిపోయాయి. దీంతో రైతులకు వేలాది రూపాయల నష్టం వాటిల్లింది. మండలంలోని ఉట్కూరు గ్రామంలో కాకర సాగు చేస్తున్న రైతు నరసింహగౌడ్ తీగ తాత్కలిక పందిళ్లు కూలిపోయాయి. దీంతో పంట నష్టపోవడమే కాకుండా, రూ.4లక్షల నష్టపోయినట్టు రైతు వాపోయారు. ఇప్పటికైన ఉద్యానవన అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులను గుర్తించి తగిన పరిహారం అందించాలని కోరుతున్నారు.

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు చల్లా రవి కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రలోని విద్యానగర్ కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 11ఏళ్ల నుంచి 14ఏళ్ల లోపు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవి కుమార్ మాట్లాడుతూ.. వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా జూన్ 5వరకు విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, కుట్లు, అల్లికలు, డాన్స్‌తో పాటుగా స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. శిక్షణ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెండె వెంకట్, పులిజాల విష్ణు కుమార్, దనావత్ సైదా, బచ్చలకూరి ఏడుకొండలు, సీఆర్పీ బుర్రి బాలయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

అమరుల త్యాగాలు వృథా కావు

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

వేములపల్లి : అమరుల త్యాగాలు వృథా కావని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో సీపీఎం సీనియర్‌నాయకులు మాలి జనార్దన్‌రెడ్డి 20వ వర్ధంతి, మాజీ జెడ్పీటీసీ మాలి పురుషోత్తంరెడ్డి 4వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని వారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాలి జనార్దన్‌రెడ్డి ఉపాధ్యాయ వృత్తి చేస్తూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేశారన్నారు. అదేవిధంగా మాలి పురుషోత్తంరెడ్డి ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేసి వారికి అండగా నిలిచారన్నారు. వీరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కులమతాల మధ్య విద్వేషాలను సృష్టించి ప్రజలను విడదీస్తున్నారని అన్నారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పి పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం దేశానికి ఎర్రజెండా ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా ప్రభుత్వాలు నెలకొల్పబడుతున్నాయన్నారు. ఎర్రజెండాతోనే ప్రజల సమస్యలు పరిష్కామవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, శశిధర్‌రెడ్డి, రవి నాయక్, పరుశురాములు, సీతారాములు, గౌతం రెడ్డి, గోవర్ధని, ప్రణీత్‌రెడ్డి, క్రాంతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

యాంత్రీకరణపై అవగాహన కల్పించాలి



కంపాసాగర్‌లో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం : శాస్త్రవేత్తలు రైతులకు యాంత్రీకరణపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కంపాసాగర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కూలీల కొరత తీవ్రంగా మారిందని, కూలీల కొరతను అధిగమించడానికి వ్యవసాయంలో యాంత్రీకరణ అత్యంత ప్రాధాన్యంగా మారిందన్నారు. వ్యవసాయ వరి పరిశోధన స్థానం కంపాసాగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ శివ ప్రసాద్, సంధ్యా రాణిలు రైతులకు పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. నీటిని ఆదా చేసి భూగర్భ జలాలను కాపాడుకోవాలన్నారు. విత్తన ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలని, ప్రైవేట్ కంపెనీ వద్ద కొనుగోలు చేసిన విత్తనాలు రశీదులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పార్వతీ చౌహన్, ఏఈఓ సమీర్ పాష, మాజీ వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, నంద్యాల రంగారెడ్డి, కొండల్ రైతులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి చేయూత



పెళ్లి కుమార్తెకు రూ.లక్ష నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన భూషరాజు పద్మయ్య కరోనా సమయంలో మృతి చెందాడు. పద్మయ్యకు ముగ్గురు కుమార్తెలు. పెద్దకుమార్తె అనిత వివాహం సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు రూ.లక్ష పెళ్లి కుమార్తె తల్లి అలివేలకు వివాహ నిమిత్తం మంగళవారం అందజేశారు. ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇప్పబస్వారెడ్డి రూ.20వేలు, బైరెడ్డి కొండల్‌రెడ్డి రూ.20వేలు, గడ్డం వెంకటయ్య, బోడ శివయ్య, కుంభం రామకృష్ణ, నీలం ఆంజనేయులు రూ.10వేల చొప్పున, పంబాల పాపయ్య, ఎస్‌కె. పాషా, కుంభం నిరంజన్, మాచర్ల ఆంజనేయులు రూ.5వేల చొప్పున రూ.లక్ష నగదు అందజేశారు.

పోరాటాల ఫలితంగానే ప్రమోషన్లు

మిర్యాలగూడ టౌన్ : పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రమోషన్ కల్పించిందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా సహాయ కార్యదర్శి బొందు పార్వతి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ యూనియన్ పోరాటాల ఫలితంగానే మినీ అంగన్‌వాడీ టీచర్లకు పదోన్నతులను కల్పించిందన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లను కూడా సూపర్‌వైజర్లుగా పదోన్నతులను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇంద్రపల్లి సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ప్రమీల, స్వరాజ్యం, సైదమ్మ, తూడి అరుణ, రషీద, విజయలక్ష్మి, విజయ,, రాధాబాయి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన

చింతపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన ఉంటుందని తీదేడు జెడ్పీహెచ్‌ఎస్ హెచ్ఎం గడ్డం సురేందర్ తెలిపారు. మంగళవారం మండలంలోని తీదేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీదేడు, నెల్వలాపల్లి, షర్థ పురం, లక్ష్మణ్ తండా, దేన్యతండా, కొత్రమాన్సింగ్ తండా, రెడ్యాతండాలలో ఆధీన పాఠశాలల విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో, నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ స్కూల్ యూనిఫాం, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, రాగి జావా అందివ్వడమేగాకుండా, డిజిటల్ తరగతుల నిర్వహణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్ని అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. 15మంది విద్యార్థులను నూతనంగా చేర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, శ్రీరాములు, దేవకుమార్, శ్రీరాములు, వాసుదేవరెడ్డి, విష్ణు కాంత, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.



బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

‘ఆదర్శ’ లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నిడమనూరు : మండలకేంద్రంలోని ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి నిర్మలా తెలిపారు. ఇంటర్‌లోని ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో ఒక్కొక్క గ్రూప్‌లో 40సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో మే 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. ఆదర్శ కళాశాలలో నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులతో బోధన ఉంటుందని తెలిపారు. కళాశాలలో ల్యాబ్‌లు, స్కాలర్‌షిప్ సౌకర్యం, క్రీడలు, ఎన్నో సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

లేబర్ కోడ్ రద్దు చేయాలి



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ నాయకుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహక సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో బీఆర్‌టీయూ జిల్లా నాయకులు అంజయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు చాంద్‌పాషా, టీఎన్‌టీయూసీ నాయకులు అంజిబాబు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు డివిజన్ కార్యదర్శి రామ్మూర్తి, ఎండీ.సయ్యద్, గౌతంరెడ్డి, జిల్లా యాదయ్య, లింగానాయక్, వినోద్, గోపానాయక్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రహదారికి ఇరువైపులా కంపచెట్ల తొలగింపు

పెద్దవూర : నాగార్జునసాగర్‌కు ప్రపంచ సుందరీమణులు రాక నేపథ్యంలో రోడ్ల వెంట కంపచెట్లను అధికారులు తొలగిస్తున్నారు. మంగళవారం పెద్దవూర గ్రామ పంచాయతీ పరిధిలోని సంగారం స్టేజీ నుంచి నాయినవానికుంట స్టేజీ వరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ జేసీబీని ఏర్పాటు చేసి నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించారు. గతంలో ప్రధాన రహదారిని ఆనుకుని కొన్ని ప్రదేశాల్లో కంపచెట్లు పెరిగిపోయాయి. దీంతో వాహనం రోడ్డు దిగితే కంపచెట్లు వాహనానికి తాకేవి. ప్రపంచ సుందరీమణుల రాక సందరర్భంగా కంపచెట్ల తొలగింపుతో నాగార్జునసాగర్– హైదరాబాద్ ప్రధాన రహదారి శుభ్రంగా తయారైందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సాగర్–హైదరాబాద్ రహదారిపై తొలగిస్తున్న కంపచెట్లు

ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

పెద్దవూర : మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో మంగళవారం బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశగురువు ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలను ఎత్తుకుని వచ్చి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డిలు హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, సులక రమణారెడ్డి, కర్ణ బ్రహ్మానందరెడ్డి, దామోదర్‌రెడ్డి, రావులపాటి లింగయ్య, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, రామాంజిరెడ్డి, గుంటుక అరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సాహూ మహరాజ్‌కు నివాళి



సాహూ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

దేవరకొండ : సామాజిక విప్లవకారుడు ఛత్రపతి సాహూ మహరాజ్ వర్థంతిని దేవరకొండ పట్టణంలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ సాహూ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను, పున్న వెంకటేష్, కదారి బలరాం, భాషానాయక్, శ్రీను, బాబ, ధశరథం గౌడ్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో పేదలకు మేలు



హాలియా : రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



తిరుమలగిరి(సాగర్) : రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

హాలియా : వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ నాగిరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ నల్లగొండ వారి సౌజన్యంతో ఐకాన్ ఆస్పత్రి నల్లగొండ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని యాచారం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలను చేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300మంది రోగులు పాల్గొన్నారు. వారికి డాక్టర్లు వివిధ పరీక్షలను ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ బాధ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలో ది గ్రేట్‌వే పాఠశాలలో మిర్యాలగూడ జ్యోతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ మువ్వా రామారావు ప్రారంభించి మాట్లాడారు. కార్డియాలజీ, గ్యాస్ట్రోంటరాలజీ మొదలగు రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శాగం పెద్దిరెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సుబాన్, కృష్ణ, లింగారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.